# పదచదరంగం

*సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ మార్చి 15, 2010.*

**కూర్పు** : నిఖిల్.



**ఆధారములు**

**అడ్డం:**

1. రాముడు పుట్టినరోజు. (5)
6. ఒకటి కంటె ఎక్కువ అంతస్తులున్న భవనము లేదా సౌధము సరళముగా. వెనుక నుండి ముందుకు. (2)
8. ఆధారము నిలువు 2 లో మధ్య అక్షరము"వ"గా మారింది.(5)
9. ఇంటిపై భాగము; పాలు, కాఫీ మొదలైన పానీయములు తాగడానికి వినియోగించే పాత్ర ఆంగ్లపదం తెలుగులో ప్రవేశించింది. వెనుక నుండి ముందుకు. (2)
10. ఒక రాగం. చివర" ర "కి గుడి పోయింది. అస్తవ్యస్తముగా.(4)
12."సూక్ష్మము","పరాకు","రత్నము","కుముద" అనే పదములలో మధ్య అక్షరముల కూర్పు. (4)
13. నేత్రములు మరోవిధముగా. ద్విత్వాక్షరంలోని వత్తు పోయింది. (3)
25. పూర్వపు రోజులలో వాడబడిన ఒక ద్రవ్యం. ఏ సంపాదన లేనివారిని " -- " సంపాదన లేనివారని వాడుక. వెనుక నుండి ముందుకు. (2)
26. ఆడవద్దని ఆజ్ఞాపించడం. మొదటి, చివర అక్షరములు కలిస్తే"పత్రము" అని అర్థము. అస్తవ్యస్తముగా. (3)
27. కన్యాశుల్కం నాటకంలో ఒక పాత్ర, చివర సున్న మాయం. చివర దీర్ఘం తగిలిస్తే, శివుని ఇలా కూడా సంబోధించవచ్చు. (3)
28. బట్టలు. చివరి రెండు అక్షరములు తారుమారయ్యి, కచకపదముగా మారింది. (4)
29. ఎడమది. పొట్టిది. మొదలు, చివర కలసి వంటయింట్లలో ఉపయోగపడే ద్రవ్యం. (3)

**నిలువు:**

1. ఇద్దరు అన్నదమ్ములు సఖ్యతతో మెలగితే వారిని వీరితో పోల్చటం పరిపాటి. (6)
2. కూతురు కూతురు లేదా కొడుకు కూతురు. (5)
3. ధన్వంతరి, కాళిదాసు, వరహామిహిరుడు మొదలైన తొమ్మిది మందికి కలిపి ఇది పేరు. (6)
4. విష్ణుమూర్తి దశావతారములలో మూడవ అవతారములోని ఆకారము. (4)
5. తగులుకు వ్యతిరేకము. మధ్య అక్షరం మాయం. (2)
6. ఒక రకమైన వాద్యం. (2)
7. గాంధిగారు ఈ పాలు తాగేవారట. (4)
11. 17 అడ్డంలోని సమాధానమే, తలక్రిందులుగా. (4)
14. "నస"కు కొమ్ములు తగిలిస్తే. (2)
16. గజానికి మూడు ----; వామనుడు బలిచక్రవర్తిని అడిగినది కూడా మూడు ----; పెళ్ళిలో వధూవరులు కలిసి నడిచేది ఏడు ----. (4)
18. షిర్డీనాధుని పేరుతో అంతమయ్యే కటికవాడు. (3)
19. ఆంగ్లములో ఛాన్స్. ఋురి తెలుగులో. (5)

15."మణులు"లో మొదటి అక్షరము పోయి,"మునులు"లో మొదటి అక్షరము చివర చేరింది. (3)

16. బురద."ఇది" తొక్కనేల? కాలు కడుగనేల? (3)

17. పండుగ సంబరాలు; పెళ్ళి సందర్భములో జరిగే హడావిడి. కుడి ఎడమైతే. (4)

21. వ్యవసాయము. రబ్బరును రెండువైపులా లాగితే అది --తుంది. (2)

22. పడవ. (2)

23. అమ్మాయిలు కాదు. మరి? (4)

20. సుధాముడు కృష్ణునికి సమర్పించినవి. చెల్లాచెదురయ్యాయి. (4)

22. స్త్రీలలో ఉత్తమురాలు. చివరి రెండు అక్షరములు "తలనుండు ఫణికి ". అస్తవ్యస్తముగా. (4)

24. రేకుతో నిలువచేసుకోడానికి తయారుచేసే పాత్రలు. అక్షరముల క్రమం మారింది. (3)

26. ఆంధ్రులకు అతి ప్రియమైనది. మామిడి కాయతో తయారు అవుతుంది. 'కాయ' మాయం. (2)

27. కళ్ళెము. చివరి అక్షరం మాయమై తలక్రిందులైంది. (2)

***తప్పులు లేకుండా, నిర్ణీత గడువులోపల ముందుగా అందుకున్న సమాధానమునకు బహుమతి ఇవ్వబడును.***

పంపవలసిన చిరునామా : **Editor, Sanghamitra, 12176 Vivacite Walk, Apt# B, St. Louis, MO 63146.**

ఈ-మెయిలు: **susri@sanghamitra.org or ainapura@yahoo.com**

## ఆహ్వానము

ఈ క్రింది శీర్షికలకు పాఠకులనుండి రచనలను ఆహ్వానిస్తున్నాము.

1. చరిత్రకెక్కిన చరితార్థులు.
2. జనపథం - జనపదం (జనులు నుడివే మాట - జనులు నడిచే బాట).
3. ఆచారములు - అంతరార్థములు.
4. మీకు తెలుసా?

5 బాలమిత్ర.

6. ముఖచిత్రం గురించి మూడు ముక్కలు.

మెదడుకు మేతపెట్టే ఈ క్రింది శీర్షికలకు మీరు కూడా మీవంతుగా సమస్యలను కూర్చి మాకు చేయూత నివ్వండి. పాల్గొన్నందుకు సంఘమిత్ర మీకు ముందుగానే కృతజ్ఞతలు తెలియజేస్తున్నది.

1. పద'చదరంగం'.
2. సమస్యల'తోరణం'.
3. చెప్పుకోండి చూద్దాం.